అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- చర్లపల్లి డివిజన్, వీఎన్‌రెడ్డినగర్ కాలనీలో ప్రచారం..

చర్లపల్లి డివిజన్, వీఎన్‌రెడ్డినగర్ కాలనీలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న కాలనీవాసులు

చర్లపల్లి, నవంబర్ 13 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి డివిజన్‌కు చెందిన వీఎన్ రెడ్డినగర్ కాలనీలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో సమావేశం కాగా.. కాలనీవాసులు బండారికి పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని, నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించిందని అన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ పలు పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు పలు సంక్షేమ పథకాలతో ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమం, ఎన్నికల సందర్భంగా రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నాయకులు వాసుదేవరెడ్డి, హన్ముంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సూర్యభగవాన్, రాంచందర్, వెంకట్ రావు, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కనకరాజుగౌడ్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు : బండారి

చర్లపల్లి, నవంబర్ 13 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల హామీలను నమ్మి మోసపోవద్దని ఉప్పల్ నియోజకవర్గం పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ బృందావన్‌కాలనీ, పల్లే ఫ్యారడైజ్‌లో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కాలనీవాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం రెండు కాలనీలకు చెందిన స్థానికులు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఉప్పల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల చూసి ఓటేయ్యాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అధికారం ఇస్తే దోపిడేనని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం కాలనీవాసులు బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, పల్లే ఫ్యారడైజ్ కాలనీ అధ్యక్షుడు ధన్‌సాగర్‌రెడ్డి, బృందావన్ కాలనీ అధ్యక్షుడు నీతా రామిరెడ్డి, నాయకులు సాయిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్ బృందావన్ కాలనీలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న కాలనీ మహిళలు

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించిన బృందావన్ కాలనీ వాసులు

అభ్యర్థి బండారికి మద్దతు ప్రకటించిన పల్లే ఫ్యారడైజ్ కాలనీవాసులు



బీఆర్ఎస్‌లో చేరిన టీవీ కాలనీ మైనార్టీ యువతకు గులాబీ కండువా కప్పిన అనంతరం మాట్లాడుతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.



గజ్జల నవీన్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

భారీగా బీఆర్ఎస్‌లో చేరిక..

రామంతాపూర్, నవంబర్ 13 : బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చిన ఎంతో మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజా గా ఉప్పల్ డివిజన్ టీవీకాలనీకి చెందిన 500 మంది యువకులు, మైనార్టీలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ,ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి లు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారన్నారు. పార్టీ పట్ల ప్రజలు మంచి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, ముస్తాక్, తదితరులు పాల్గొన్నారు.

- సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమంటూ నాచారంకు చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జల నవీన్‌రెడ్డి, ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , రాగిడి లక్ష్మారెడ్డి నేతృత్వంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు మంతి హరీశ్‌రావు ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం కృషి చేస్తానని నవీన్‌రెడ్డి తెలిపారు.

ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాయకులు

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ఉప్పల్, నవంబర్ 13 : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని, ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టోను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

- హబ్సిగూడ డివిజన్‌లోని స్ట్రీట్ నంబర్ 1, ఓయూ క్యాంపు బస్తీలలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

నాచారంలో మాట్లాడుతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఓయూ క్యాంపు బస్తీలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి

బండారికి మద్దతు..

చర్లపల్లి, నవంబర్ 13 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని రామకృష్ణనగర్ కాలనీలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్‌లతో కలిసి ఆయన ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని తిరుమల హార్మోని అపార్ట్‌మెంట్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు కాలనీలకు చెందిన స్థానికులు బండారికి మద్దతు ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్‌రెడ్డి, నాయకులు మురళీపంతులు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణానగర్ కాలనీలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్‌తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కాలనీవాసులు

అభ్యర్థి బండారికి మద్దతు ప్రకటిస్తున్న తిరుమల హార్మోని అపార్ట్‌మెంట్ కాలనీవాసులు